01ATP29_01ATP29.qxd 29-12-2022 PM 11:37 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 30 డిసెంబర్ 2022 పేజీలు : 04

- గతప్రభుత్వం మేలు చేయకపోయినా.. ఈ రోజు మనపై నిందలు వేస్తోంది..!
- పాఠశాల విద్యకు ప్రాధాన్యత
- భావితరానికి ఆధునిక టెక్నాలజీ అందుబాటు
- అన్ని వర్గాలకు అండగా నిలిచిన ప్రభుత్వం మనది
- దుర్మార్గపు ఆలోచనలతో టిడిపి కుట్రలు పన్నుతోంది
- తిప్పికొట్టాలని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపు

ప్రభుత్వం చేస్తున్న మేలు ప్రతి గడపకూ తీసుకెళ్లాలి

ట్యాబులను విద్యార్థులకు అందజేస్తున్న ఎమ్మెల్యే

రామగిరి, డిసెంబర్ 29 ప్రభాతవార్త

దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ బడుగు, బలహీన, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. ప్రభుత్వం చేస్తున్న మేలును వాలంటీర్ల సహకారంతో పార్టీ సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు ప్రతి గడపకూ తీసుకెళ్లాలని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో నూతనంగా ఏర్పాటైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సచివలయాల కన్వీనర్లు, వాలెంటీర్లతో గురువారం సమావేశాలు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముందుగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మన అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపారు. ప్రజల చెంతకు నేరుగా ప్రభుత్వాన్ని తీసుకొచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అన్ని వర్గాల సంక్షేమంతోపాటు అభివృద్ధికి బాటలు వేశారు. ప్రజల కోసం జగనన్న ఏం చేస్తున్నాడు. మన ఎమ్మెల్యే ఏం చేస్తున్నాడనే విషయాలను సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు ప్రజలకు తెలియజేయాలి. మన ప్రభుత్వం ఏమి చెప్పిందో అది చేసింది. గత ప్రభుత్వంలో చంద్రబాబు చెప్పిందేదీ చేయలేదు. ఈ విషయాన్ని ప్రతి ఇంటికీ తెలియజేయాలన్నారు. వాలెంటీర్ల సహకారం తీసుకుని ఇంటింటికీ వెళ్లాలన్నారు. అందరికీ మేలు చేస్తున్న ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ చేయని మ ఏలును మన రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నారన్నారు.

పాఠశాల విద్యకు ప్రాధాన్యత ..!

దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. రామగిరి, మిగతా 3 లో

జిల్లా పోలీసుల పనితీరు భేష్

అరాచక శక్తుల, ముఠాలపై ఉక్కుపాదం

పక్కాగా శాంతి భద్రతలు

అనంతపురం జిల్లా పోలీసు -2022 క్రైం రివ్యూలో జిల్లా ఎస్పీ వెల్లడి

విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ డా.కె.ఫక్కీరప్ప, పక్కన ఏఎస్పీలు, డీఎస్పీలు

అనంతపురం క్రైం, డిసెంబర్ 29 ప్రభాతవార్త

2022 సంవత్సరంలో జిల్లా పోలీసుల పనితీరు ప్రశంస, అనందనీయమని అనంతపురం జిల్లా ఎస్పీ డా.కె.ఫక్కీరప్ప పేర్కొన్నారు. గురువారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో అనంతపురం జిల్లా పోలీసు -2022 క్రైం రివ్యూపై ఏఎస్పీలు, డీఎస్పీలతో కలిసి ఎస్పీ విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....అరాచక శక్తుల, ముఠాలపై పోలీసుల ఉక్కుపాదం మోపామని, పక్కాగా శాంతి భద్రతలు, ప్రజల ప్రశాంత జీవనానికి దోహదపడ్డాన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీగా ఆయుధాలు (18 తుపాకులు) స్వాధీనం చేసుకున్నామని, అంతరాష్ట్ర ఆయుధాల ముఠాని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. హత్యలు, అత్యాచారాలు, ఫోక్సో కేసులు ,ఎస్సీ, ఎస్టీ,లపై జరిగిన నేరాలు, రోడ్డు ప్రమాదాలు చాలా తగ్గాయన్నారు. ప్రజలకు జవాబుదారీగా పోలీసులు విధులు నిర్వర్తించి పొగొట్టుకున్న సొత్తులో 62 శాతం రికవరీ చేశామన్నారు. ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్న ఆరుగురిపై పిడి యాక్టు నమోదు చేశామని, అందులో నలుగురిని జిల్లా బహిష్కరణకు ప్రతిపాదనలు పంపామన్నారు. .మహిళల భద్రతలకు పెద్దపీట వేశామని, మహిళా పోలీసుల ద్వారా అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహించామని, లోన్ యాప్స్, సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. జోగినీ, బసివినీ దురాచార వ్యవస్థపై యుద్ధం చేశామని, జోగినీ,బసివినీల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. పోలీసు స్టేషన్‌కి వెళ్లకుండా, ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా పొగొట్టుకున్న సెల్‌ఫోన్లు రికవరీ చేయడంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. వరదల్లో పోలీసులు ప్రజలకు అండగా నిలిచి సురక్షితంగా కాపాడారన్నారు. టెక్నాలజీని వినియోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని, విశిష్ట గుర్తింపు కూడా వస్తుందన్నారు. పోలీసు పిల్లల భవిష్యత్తు కోసం తీవ్రకృషి చేశామని, ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. నిరుద్యోగ యువతి యువకులకు సివిల్స్,తదితర కోచింగ్ కార్యక్రమాలు బాసటగా నిలుస్తున్నాయన్నారు.

ముఖ్యమైన కేసుల ఛేదన : అక్రమ ఆయుధాలు తయారీ, విక్రయం, సరఫరా చేస్తున్న అంతరాష్ట్ర ముఠాని పోలీసులు పట్టుకున్నారు. ఆరుగుర్ని అరెస్ట్ చేసి 18 తుపాకులు, 95 రౌండ్లు, 29 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా సభ్యులపై మధ్యప్రదేశ్, కర్ణాటక, గోవా, ఆంధ్రప్రదేశ్‌లలో కేసులున్నాయి. ఏపి, తెలంగాణ రాష్ట్రాలలో గత కొన్నేళ్లుగా హత్యలు, మిగతా 4 లో

పేపర్‌యాడ్స్‌కే పరిమితమైన రాష్ట్రాభివృద్ధి

రైతు పాదయాత్రలో పాల్గొన్న పరిటాల సునీత,శ్రీరాం

పాదయాత్రలో పాల్గొన్న రైతులు,కార్యకర్తలు,

- పాదయాత్రలో జన నీరాజనం.. రైతుల సమస్యల వెల్లువ
- రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం
- ప్రతి రైతుకు ఎకరానికి 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసిన మాజీ మంత్రి పరిటాల సునీత

ఆత్మకూరు డిసెంబర్ 29 ప్రభాతవార్త

రైతుల సమస్యలను,వారు పడుతన్న ఇబ్బందులను తెలుసుకుంటూ తెదేపా నాయకురాలు మాజీ మంత్రి పరిటాల సునీత ఆత్మకూరు మండలంలోని సింగంపల్లి నుంచి ఆత్మకూరు వరకు 16 కిల్లోమీటర్లు పాదయాత్ర దిగ్విజయంగా సాగింది.మండలంలోని రైతన్నలు భారీగా పాల్గొని పరిటాల సునీత చేపట్టిన రైతుయాత్రకు సంఘీభావం తెలిపారు.గురువారం సింగంపల్లి గ్రామంలో గల పోలేరమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. అ తర్వాతా కందుకూరులో చంద్రబాబు పర్యటన సందర్భంగా అపశృతిలో టిడిపి కార్యకర్తలు మృతిచెందిన వారి కోసం రెండు నిమిషాలు మౌనంపాటించారు.సింగంపల్లి నుంచి సింగంపల్లి తాండాకు పాదయాత్ర సాగించగా గ్రామానికి సమీపాన గల అరటితోటను పరిశీలించి, అరటితోట రైతును పరామర్శించారు. ఇటీవల వర్షాలకు జరిగిన పంట నష్టంపై ఆరాదీశారు.వై.కొత్తపల్లి వద్ద టమోట రైతలతో మాట్లాడి ప్రస్తుతం ధరలు ఎంత ఉన్నాయని, గతంలో జరిగిన పంట నష్టం,ప్రభుత్వం నుంచి అందిన సాయం గురించి ఆరాతీశారు. వై.కొత్తపల్లిలో సాగుతున్న రైతుపాదయాత్రలో పరిటాల శ్రీరాం పాల్గొన్నారు.వై.కొత్తపల్లి గ్రామానికి చెందిన కొందురు వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలోకి పరిటాల సునీత,పరిటాల శ్రీరాం సాదరంగా ఆహ్వానించారు.పాదయాత్రలో సాగుతుండగా దారి ప్రక్కన రైతన్న తోటలో వేరుశెనగ విత్తనం వేయుట గమనించిన మాజీ మంత్రి సునీత రైతులతో కలసి పరిటాల శ్రీరాం గొర్రతోలగా పరిటాల సునీత విత్తనం వేశారు. పాదయాత్ర ఆత్మకూరుకు చేరిన పిదప మండల కేంద్రంలో రైతుల ఉద్దేశించి పరిటాల సునీత మాట్లాడుతూ పాదయాత్రలో పలువురు రైతులను కలిసానని,వారి కష్టా,నష్టాలు అడిగి తెలుసున్నానని పేర్కొన్నారు.అరటి పంట సాగుచేసిన రైతు లక్ష్మన్న బాధ వర్ణాతీతమని,వర్షాలకు,తుఫానులకు పంటనష్ట పోతే కనీసం రైతులను పరామర్శించే వారులేరని ఆవేదన మిగతా 3 లో

ప్రభుత్వ విప్ పిచ్చి ప్రేలాపణలు

- కాలవ ధ్వజం

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పాత్రికేయులకు ముప్పు తలపెడతానని బహిరంగంగా హెచ్చరించడాన్ని అతని బరితెగుంపునకు పరాకాష్ఠగా టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రికాలవ శ్రీనివాసులు అభివర్ణించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒకప్రకటన విడుదల చేశారు. విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మరీ హెచ్చరికలు జారీ చేస్తున్నాడంటే అతను ఎంత ఫ్రస్టేషన్‌లో ఉన్నాడో అర్థం అవుతుందన్నారు. భౌతిక దాడులు చేయించడంపై కాపు నైజమని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి నాళ్లలోనే జర్నలిస్టు ఆవుల మనోహర్‌పై దాడి చేయించిన హీన సంస్కృతి కాపు రామచంద్రారెడ్డిదన్నారు. తరువాత తనకు పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వలేదన్న కక్షతో లక్ష్మి అనే మహిళ నిర్వహిస్తున్న క్రషర్ పై అమానుషంగా దాడి చేయించి పలువురిని చితకబాదిన ఘటనకు కాపు బాధ్యుడు కాదా అని ప్రశ్నించారు. రాయదుర్గం పట్టణంలో లోక్ సత్తా నాయకుడు బాబుపై విప్ కాపు ప్రోద్బలంతోనే దాడి జరిగినట్లు విధజతమైందన్నారు. ఇలా ప్రశాంత రాయదుర్గంలో అలజడులు సృష్టిస్తూ, ప్రజలను భయకంపితులను చేస్తున్న ప్రభుత్వ విప్ శాంతి భద్రతలకు ముప్పుగా పరిణమించాడన్నారు. ప్రజలిచ్చిన అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రశ్నించిన వారిపై భౌతిక దాడులకు తెగబడుతున్న కాపు తనపై అడ్డగోలు విమర్శలకు దిగుతున్నాడని కాలవ దుయ్యబట్టారు. తాను పవిత్రమైన పాత్రికేయు వృత్తి నుంచి వచ్చి నిబద్ధతో ప్రజా స్వామ్య బద్ధంగా రాజకీయాలు సాగిస్తున్నాని కాలవ స్పష్టం చేశారు. ప్రముఖ పత్రికల విలేకర్లకు తనవల్ల ముప్పు ఉందని కాపు ఆరోపించడాన్ని కాలవ తీవ్రంగా తప్పుబట్టారు. పాత్రికేళ్ల రాజకీయ మిగతా 3 లో

సంక్షేమం.. అభివృద్ధిపైనే సీఎం జగన్ దృష్టి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

- మంచి చేస్తున్న ప్రభుత్వంపై ప్రతిపక్షాల విమర్శలు
- మనం చేసిన మంచిని ప్రతి ఇంటికీ తెలియజేయండి
- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 29 ప్రభాతవార్త

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిపైనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టి సారించారని, అయితే మంచి చేస్తున్న ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని రాయల్‌ఫంక్షన్ హాల్, కెటిఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం ఉదయం, సాయంత్రం కన్వీనర్లు, వాలెంటీర్ల సమావేశాలను నిర్వహించారు. కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డితోపాటు నియోజకవర్గ పరిశీలకులు వెంకటరెడ్డి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్వీనర్లు వాలెంటీర్లనుద్దేశించి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడున్నరేళ్ల పాలనలోనే చరిత్రలో నిలిచేలా సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారన్నారు. అవినీతి రహిత పాలన కోసం వార్డు వాలెంటీర్, సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి లబ్దిదారుల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారన్నారు. అర్హత ప్రామానికంగా ఏ పథకం పొందాలన్నా నేరుగా సచివాలయం ద్వారానే లబ్దిదారులను గుర్తించి పథకాలను అందిస్తూ పారదర్శక పాలనను అందిస్తున్న ఘనతను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాధించారన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న మిగతా 3 లో

జగనన్న శ్వాశ్వత భూ హక్కు పథకం క్రింద

333 గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తి

- జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ చిత్రంలో సంయుక్త కలెక్టర్ తదితరులు

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:

డాక్టర్ వైఎస్ఆర్ శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం క్రింద జిల్లాలో 461 గ్రామాలకు గాను 333 గ్రామాల్లో డ్రోన్ సర్వే ప్రక్రియను పూర్తి చేసినట్లు జిల్ల కలెక్టర్ బసంత్‌కుమార్ వివరించారు. గురువారుం విజయవాడ సిసిఎల్ఎ కార్యాలయం నుండి వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకం, రీ సర్వే తదితర అంశాలపై అన్నిజిల్లాల కలెక్టర్‌లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు పుట్టపర్తి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, సర్వేఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రీసర్వే పనులు త్వరితగతిన చేపట్టేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ఎంపిక చేసిన 26 గ్రామాలో 7 గ్రామాలకు సంబంధించి ల్యాండ్ పార్సిల్ మ్యాప్(ఎల్‌పిఎం) ప్రింటింగ్‌కు రావడం జరిగిందని, మిగిలిన గ్రామాలో ప్రింటింగ్ ప్రక్రియ జరుగుతోందన్నారు. అలాగే జిల్లాఓ 24 గ్రామాలకు విలేజ్ మ్యాప్‌లు కూడా రావడం జరిగిందని, గ్రౌండ్‌టు థింగ్‌కు సంబంధించి 4 గ్రామాల్లో ప్రక్రియ పూర్తి చేశామని, మిగిలిన గ్రామాల్లో కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఆయా గ్రామాల్లో ఈ ప్రక్రియను జనవిర 15లోపు పూర్తి చేసేందుకు అన్ని విధాల చర్యలు చేపడతామన్నారు. రీ సర్వేపై ఇప్పటికే జిల్లా, మండల, క్షేత్రస్థాయిల్లో అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించామని, అందులో రీ సర్వేపై అన్నిరకాల అంశాలను కులంకుషంగా తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రహదారుల భూసేకరణ వేగవంతం చేయడి - వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఆర్‌అండ్‌బి ప్రిన్సిపుల్ సెక్రెటరీ

జాతీయ, రాష్ట్ర రహదారుల ప్రాధాన్యతను గుర్తించిభూసేకరణ, పరిహారం చెల్లింపులు, చేపట్టి రహదారుల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవానలి రాష్ట్ర రోడ్డు రవాణా మరియు ఆర్‌అండ్‌బి ప్రిన్సిపాల్ సెక్రెటరీ పి.ఎస్.ప్రద్యుమ్న సూచించారు. గురువారం మధ్యాహ్నం ఆమె అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం నుండి కలెక్టర్ పి.బసంత్‌కుమార్, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి.ఎస్.ప్రద్యుమ్న మాట్లాడుతూ, రహదారుల నిర్మాణానికి రూ.50 వేల కోట్లు అందుబాటులో ఉందని, భూసేకరణ, పరిహారాల చెల్లింపు పూర్తి చేసిన వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నూతనంగా ఏర్పడిన శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి చేరుకునేందుకు అన్ని వైపుల నుండి రవాణ సౌకర్యాలు మెరుగుపరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమైనట్లు తెలిపారు. జిల్లా కేంద్రం మీదుగా నాలుగు లైట్ల రహదారికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, ఎన్‌హెచ్ఎఐ వారి ప్రాజెక్టులకు 590 హెక్టార్లు, మోర్త్, ఆర్‌అండ్‌బి వారి ప్రాజెక్టులకు 800 హెక్టాల భూమి అవసరం వుందని, ఆ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు రెవెవన్యూ అధికారులు, ఎన్‌హెచ్ఎఐ, ఆర్‌అండ్‌బి శాఖల అధికారులు పాల్గొన్నారు.

పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా ప్రారంభమైన

ఇంటర్ కళాశాలల క్రీడా పోటీలు స్పోర్ట్స్ టెక్-2022-23

క్రీడలను ప్రారంభిస్తున్న డిప్యూటీ కలెక్టర్, సిఇఓ ఆన్‌సెట్ జి.కేశవనాయుడు , మాట్లాడుతున్న శ్రీ బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ కిషోర్ పల్లె

అనంతపురం, డిసెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక రుద్రం పేట అనంతపురంలోని పివికెకె ఇంజీనీరింగ్ కళాశాలలో గురువారం నుంచి మొదలు మూడు రోజులపాటు, జూనియర్ కళాశాలల మధ్య క్రీడా పోటీలు స్పోర్ట్స్ టెక్-2కె22-23 పేరిట ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ కలెక్టర్, సిఇఓ ఆన్‌సెట్ జి.కేశవ నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ కిషోర్ పల్లె మాట్లాడుతూ.. కళాశాలలో విద్యతోపాటు క్రీడలు కూడా అంతర్భాగమని, అందుకుగాను అంతర్జాతీయ స్థాయిలో కళాశాల క్రీడా ప్రాంగణాలు అభివృద్ధిపరచామని, కళాశాల విద్యార్థినీ విద్యార్థులెం దరో జెఎన్‌టియు యూనివర్సిటీ బృందాలలో ప్రాతినిధ్యం వహించడం ఎంతో గర్వకా రణమన్నారు. ప్రతి సంవత్సరం క్రీడల అభివృద్ధికి నిధులు కేటాయిస్తు న్నామన్నారు. ఈ సంవత్సరం నూతనంగా హ్యాండ్ బాల్ కోర్టును కూడా స్థాపించామని, దీనిని జి.కేశవనాయుడు చేతులు మీదుగా ప్రారంభించామని అలాగే క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బాస్కెట్‌బాల్, హైజంప్, లాంగ్ జంప్ లాంటి ఎన్నో క్రీడల ప్రాముఖ్యత వివరిస్తూ నిరంతర సాధన తోనే క్రీడలలో విజయం సాధిసా ్తరన్నారు. జి.కేశవనాయుడు మాట్లాడుతూ.. పివికెకె ఇంజినీ రింగ్ కళాశాలలో ఇంత ఘనంగా జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు క్రీడలు నిర్వహించడం ఎంతో సంతోషించ దగ్గ విషయమన్నారు. శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడే ఇటువంటి కార్యక్ర మాలను మరింతగానిర్వహించి విద్యార్థులతో క్రీడా స్ఫూర్తి నిం పాలని సూచించారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ ప్రారంభో త్సవ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి పల్లె సింధూర, ప్రత్యేకాధికారి ప్రొ.శ్రీని వాసులురెడ్డి, రిటైర్డ్ కేరళడిజిపి శంకర్‌రెడ్డి, యాజమానయ ప్రతినిధి శ్రీకాం త్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా.బండి రమేష్‌బాబు, బాలాజీ ఎంబిఏ, ఎంసిఏ కళాశాలల ప్రిన్సిపాళ్లు డా.సుబ్బారావు, డా.మన్మదేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కవాతు నిర్వహిస్తున్న క్రీడాకారులు

విద్యుత్ సౌకర్యంకల్పించి రైతులను ఆదుకోండి

నీటి ప్రవాహానికి ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసమైన దృశ్యం

బొమ్మనహాళ్, డిసెంబర్ 29 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఏలంగి గ్రామం నుంచి మైలాపురం, కొనగనహల్లి, లింగదహాల్, ఉద్దేహాల్, బండూరు, కల్లుదేవహనహల్లి, బొల్లనగుడ్డం, కల్లుహొళ్ల, సింగేపల్లి గ్రామాలలోనినిరుపేద రైతులు వేదావతి పరివాహక ప్రాంతాలలో బోరు బావులు వేసుకుని పైప్‌లైన్ సహాయంతో పంట సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. అలాంటి రైతులకు అతి వృష్టి, తుఫాన్లు సంభవించడం వల్ల విద్యుత్ మోటార్లు, స్తంబాలు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్న స్థలాల్లో కోతలకు గురై నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాయని, విద్యుత్ అధికారుల సహకారం కోసం ఎదురు చూస్తున్నట్లు రైతులు తెలిపారు. అకాల వర్షాలకు ప్రకృతి వికృతాలవల్ల నష్టపోయిన రైతులకు విద్యుత్‌శాఖ, విద్యుత్ లైన్లను మరమ్మత్తు చేసి ట్రాన్స్‌ఫార్మర్లు బిగించి సర్వీసులు అందించాల్సిన బాధ్యత వారిపై ఉందని, నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేక పోవడంతో సుమారు 2వేల మందిరైతులు పంట సాగు చేయడానికి నీటి సౌకర్యం లేక విద్యుత్ లేక మౌనంగా ఉన్నామన్నారు. రైతులంతా మొదటి పంటను కోల్పోయామని రెండవ పంట సాగు చేయాలంటే విద్యుత్ శాఖ సహకరించకపోతే ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఆగిపోతుందని స్థానికులు అన్నారు. ఇప్పటికైనా అధికారులు ముందుకురాకపోతే రైతులందరూ విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద, విద్యుత్ కార్యాలయాల వద్ద నిరసన వ్యక్తం చేయాల్సిన పరిస్థితి వస్తుందని రైతులు తెలిపారు.

స్టోర్ డీలర్ ఆత్మహత్య యత్నం

- పురుగులమందు తాగుతూ వాట్సాప్‌లో పెట్టిన బాధితుడు

స్టోర్ డీలర్ చౌడప్ప

చిలమత్తూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త : చిలమత్తూరు పంచాయితీ పరిదిలో స్టోర్ డీలర్ చౌడప్ప ఓ వ్యవసాయ పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం గురువారం కలకలం రేపింది. ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డ బాధితుడు చౌడప్ప ఆత్మహత్యయత్నానికి కారణం, కారకుల పేర్లుచెబుతూ పురుగులమందు తాగే వీడియోను వాట్సాప్ పోస్టు చేయడం పెద్ద దుమారమే లేపింది. వీడియో చూసిన చౌడప్ప సహచరులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని చౌడప్పను చిలమత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. డా.రామకృష్ణ ప్రాథమిక చికిత్స చేసి హిందూపురం ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలని సిఫార్సు చేయగాచౌడప్పను కారులో మెరుగైన వైద్యం కోసం పురం ఆసుపత్రికి తరలించారు. చౌడప్ప మొదటి నుంచి వైఎస్ఆర్‌సిపిలో కార్యకర్తగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రస్తుతం వైసీపీ నాయకురాలు మధుమతి వెంట ఉన్నారు.

పోలీసుల వేదింపులే కారణమా..? : ఓ భూ సమస్య వివాదం చౌడప్ప గత కొద్ది రోజులుగా పరిష్కారం కోసం పోరాడుతున్నాడు. ఈ వ్యవహారాంలో చౌడప్పకు అటు సొంత పార్టీలోనే ఓ వర్గం వ్యతిరేకిస్తూ తనను, తన కుటుంబాన్ని అవమానపరుస్తున్నారని వీడియోలో అధికార పార్టీ నాయకుడి పేరుతోపాటు పోలీసు అధికారి పేరు ప్రస్తావించాడు. దీంతో పోలీసుల వేదింపులే ఆత్మహత్యాయత్నానికి కారణమా అంటూ స్థానికంగా చర్యలు మొదలయ్యాయి.

ఎలాంటి వేదింపులకు గురి చేయలేదు : ఎస్సై శ్రీనివాస్ : చౌడప్ప ఆత్మహత్య యత్నంలో తాను కానీ, తన సిబ్బంది కానీ ఎలాంటి వేదింపులకు గురి చేయలేదని స్పష్టం చేశారు. చట్టంకు ఎవరు అతీతులు కాదని, చట్టం తనపని తానుచేసుకుంటూ వెళ్తుందన్నారు. ఆత్మహత్యా యత్నం సంఘటనపై ఆరా తీస్తున్నామన్నారు.

శబరిమలకు పాదయాత్ర

పాదయాత్ర చేస్తున్న గురుస్వామి మణి

చిలమత్తూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త : చిలమత్తూరు నుంచి శబరిమలలో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయం వరకు గురుస్వామి మణి పాదయాత్ర గురువారం ఆరంభమైంది. ఇరుముడి కట్టుకుని ప్రత్యేక పూజలు అనంతరం మణి శిష్య బృందం ఆంధ్ర సరిహద్దు వరకు గీతాలాపనతో సాగనంపారు. ఈ సందర్భంగా పాదయాత్ర చేపట్టిన గురుస్వామిమణి మాట్లాడుతూ.. సర్వేజనసుఖినోభవంతు..అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు భారతీయ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని పాదయాత్ర చేపట్టడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అన్నదాన ప్రభువు, అనాధల రక్షకుడు, ఆపద్బాంధవుడు అయ్యప్పేనని, అయ్యప్పను కొలిస్తే మన:శాంతి చేకూరుతుందన్నారు. పలు దశాబ్దాలుగా మాల ధారణతో మణికి మండలంలో మంచి గురుస్వామిగా గుర్తింపు ఉంది.

కందుకూరు ఘటనపై నివాళులు అర్పించిన మాజి ఎంయల్ఎ ఉన్నం

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం డిశంబర్ 29 ప్రభాతవార్త, : చంద్రబాబునాయుడు కందుకూరులో ఇదేంఖర్మ కార్యక్రమంలో తొక్కిసలాటలో 8మంది మృతి చెందిన ఘటనకు మృతుల కుటుంభాలకు టీడీపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు,మాజి ఎంయల్ఎ ఉన్నం హనుమంతరాయచౌదరి,యువనాయకులు మారుతిచౌదరి సీనియర్ నాయకులు,మండల నాయకులు కార్యకర్తలు మండలంలోని నాగిరెడ్డిపల్లిలో మృతులకుటుంభాలకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు.అనంతరం కార్యకర్తలకు ఎల్లవేళలా తెదేపా పార్టీ అండగావుంటుందని అన్నారు.

ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఎంపిపి

ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపిపి

బ్రహ్మసముద్రం డిశంబర్ 29 ప్రభాతవార్త, : డిజిటల్ విద్యావిదానంలో భాగంగా వైయస్ఆర్‌సీపి ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసి విద్యార్థులకు డిజిటల్ విదానంలో విధ్యను మరింత సులువుగా చేయాలన్న ఉద్దేశంలో భాగంగా మండలంలోని పిల్లలపల్లిలో 8వ తరగతి 26మంది విద్యార్థులకు ఎంపిపికంభంచంద్రశేకర్‌రెడ్డి,సర్పంచ్ గోవిదప్ప, హనుమంతరెడ్డి తదితరులు విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

జిల్లా కలెక్టర్‌ను కలసిన నూతన పశుసంవర్ధక శాఖ సంచాలకులు

శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం), డిసెంబర్ 29, ప్రభాతవార్త

కలెక్టర్‌ను కలసిన నూతన పశుసంవర్ధక శాఖ సంచాలకులు శుభదాస్

శ్రీసత్యసాయి జిల్లా పశు సంవర్ధక శాఖ సంచాలకులుగా పూర్తిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ శుభదాస్ గురువారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ బి.నంత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో ఇక్కడ పని చేస్తున్నటువంటి డిడిఓ పదోన్నతిపై అనంతపురం జిల్లా జెడిగా బదిలీ కావడంతో ఆయన స్థానంలో హిందూపురం డిడిఓగా పని చేస్తున్న డాక్టర్ శుభదాస్ బుధవారం సత్యసాయి జిల్లా కేంద్రంలో అదనపు బాధ్యతలు స్వీకరించారు.

ల్యాండ్ సర్వే-ఆఫీస్ ఆటోమేషన్‌లలో సాంకేతిక శిక్షణను సద్వినియోగం చేసుకోండి

-పాలటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌కుమార్

కళ్యాణదుర్గం-ప్రభాతవార్త : పదవ తరగతి చదువుకుని ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులకు ల్యాండ్ సర్వేయింగ్, ఆఫీస్ ఆటోమేషన్‌ల శిక్షణా కార్యక్రమాన్ని బోరంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌కుమార్ తెలిపారు.ఈ కోర్సులు చేయడం వల్ల ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని పేర్కొన్నారు. కనుక ఈ కోర్సులు ల్యాండ్ సర్వేయింగ్ మూడు మాసాలు, ఆఫీసు ఆటోమేషన్ నాలుగు మాసాలు శిక్షణ ఉంటుందని, ఆసక్తి ఉన్న నిరుద్యోగులు ప్రవేశరుసుముగా రూ.6వేలను చెల్లించి, జనవరి-2023,10వ తేదిలోపున ధరఖాస్తు చేసుకోవాలని, అనంతరం 17వ తేది నుండి శిక్షణ ప్రారంభం అవుతుందని తెలిపారు.

కందుకూరు ఘటనపై నివాళులు అర్పించిన కన్వినర్ శ్రీరాములు

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం డిశంబర్ 29 ప్రభాతవార్త, : చంద్రబాబు నాయుడు కందుకూరులో ఇదేంఖర్మ కార్యక్రమంలో తొక్కిసలాటలో 8మంది మృతి చెందిన ఘటనకు మృతుల కుటుంభాలకు టీడీపి కన్వినర్ శ్రీరాములు సీనియర్ నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు మండలంలోని బ్రహ్మసముద్రం మండల కేంద్రంలోని ఎన్‌టిఆర్ విగ్రహంవద్ద మృతులకుటుంభాలకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు.అనంతరం కార్యకర్తలకు ఎల్లవేళలా తెదేపా పార్టీ అండగావుంటుందని అన్నారు.ఘటనలో మృతి చెందిన తెదేపా కార్యకర్తలకు అండగా మేముసైతం అంటూ కార్యకర్తలతోకలిసి ఆర్థిసాయం చేస్తామన్నారు.

నెల్లూరు ఘటనలో మృతి చెందిన 8 మంది టిడిపి కార్యకర్తలు

- రాయదుర్గంలో టిడిపి శ్రేణులు మృతులకు ఘన నివాళులు

నివాళులర్పిస్తున్న టిడిపి శ్రేణులు

రాయదుర్గంటౌన్, డిసెంబర్ 29 ప్రభాతార్త : టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నెల్లూరు జిల్లా కందుకూరులో నిర్వహించిన సభకు వచ్చి వచ్చి తొక్కిసలాటలో మృతి చెందిన 8 మంది టిడిపి కార్యకర్తల ఆత్మకు శాంతి కలుగాలని రాయ దుర్గం పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం రాయదు ర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మృతి చెంది అమరులైన టిడిపి కార్యకర్తల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళుర్పిం చారు. టిడిపి పార్టీ కార్యకర్తలు మృతి చెందడం బాధకరన్నారు తెలుగుదేశం పార్టీ మృతుల కుటుంబాలకు అండగా ఉంటుందని రాయదుర్గం టిడిపి పట్టణ అధ్యక్షులు పుసులేటి నాగరాజు పేర్కొన్నారు. ప్రాణాలను కోల్పోయిన 8 మంది బాధిత కుటుంబాలకు టిడిపి పార్టీ నేతల నుంచి 24 లక్షల అందించిందన్నారు. పార్టీ నిర్వహించిన సభకు వచ్చి ప్రాణాలు కోల్పోయార ని వారి ప్రాణ త్యాగాలు మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికా ర ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, మండల కన్వీనర్ కురుబ హనుమంతు, ప్రధాన కార్యదర్శి ఇనాయత్, గుమ్మఘట్ట క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సనన్నన్న, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మల్లి, బదూరు తిప్పేస్వామి, వై. వెంకటేసులు, సిమెంట్ శీనా, పై తోట సిద్దన్న, కెడిమి తిప్పేస్వామి, బిసి సెల్ ధనర్జున, నాయకులు మారెప్ప, రావుత్, రాజశేఖర్, పైత అంజి, యువత అశోక్, దాసరి సత్తి, భజంత్రీ కృష్ణ, జావీద్, పైతోట శీన తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యున్నతి కోసం సీయం కృషి చేస్తున్నారు.

-విద్యార్థులు ట్యాబులను సద్వినియోగం చేసుకోవాలి

రాయదుర్గం మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఉషారాణి

విద్యార్థులకు ట్యాబులు అందజేస్తున్న ఉషారాణి, వైసిపి శ్రేణులు

కనేకల్లు, డిసెంబర్ 29 ప్రభాతవార్త : రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరూ నాణ్యత ప్రమాణాలతో కూడి విద్యను అభ్యసించి సాంకేతి నైపుణ్యతను పెంపొందించుకోవాలన్న లక్ష్యంతో విదా ర్థుల అభు న్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో 8 తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబులను సరఫరా చేయించారని రాయదుర్గం మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఉషారాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీయం జగన్ సరఫరా చేయించిన ట్యాబులను ప్రభుత్వ విఫ్ రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని కళేకుర్తి గ్రామం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు గురువారం ట్యాబుల పంపిణీ కార్యక్రమం నిర వ్హించారు. ఈ కార్యక్రమానికి రాయదుర్గం మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఉషారాణి, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, ఎంపిటిసి బోయ మారెన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాకమిటి చైర్మన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేసి విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ట్యాబులను ఏలా ఉపయోగించుకోవాలో పాఠశాలలో అవగాహన కల్పిస్తారని విద్యార్థులకు రాయదుర్గం మాజీ మార్కెట్ యార్డు చైర్మ పర్సన్ ఉషారాణి సూచించారు. ముఖ్యంగా నాడు- నేడు కింద ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల నిర్మాణం సుందరీకరణ మౌళిక సదుపాయాల కల్పన కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం పాదయాత్రలో ఇచ్చిన హామీలన్ని 90 శాతం అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పాలన కొనసాగిస్తున్నారనా న్నారు.

గర్భిణీలకు వైద్య పరీక్షలు

గర్భిణీలకు వైద్య పరీక్షలు చేస్తున్న చెన్నారెడ్డి

కనగానపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మండల వైద్యాధికారి డా.చెన్నారెడ్డి ఆధ్వర్యంలో గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణీలకు హెచ్‌బి టెస్ట్, హెచ్ఐవి టెస్ట్, హెచ్‌బి సాగ్ టెస్ట్, బిపి టెస్ట్, అబ్డోమినల్ టెస్టులు ల్యాబ్‌లో పరీక్షించి హై రిస్క్ గర్భిణీలకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేయడం జరిగింది. మిగిలిన గర్భిణీలకు మందులు పంపిణీచేశారు. గర్భిణీలకు వైద్యం అవసరం, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం వాటి ఉపయోగాలపై గర్భిణీలకు క్షుణ్ణంగా డా.చెన్నారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచక్ష గోవిందమ్మ, సూపర్‌వైజర్లు శ్రీనివాసులు, ముని లక్ష్మి, ఆరోగ్య స్బిబంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

టిడిపి జిల్లా అధికార ప్రతినిధిగా పల్లెపు సోమశేఖర్

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:

పల్లెపు సోమశేఖర్

అమడగూరు మండలం దిగువ గువ్వలపల్లి గ్రామానికి చెందిన వల్లెపు సోమశేఖర్‌ను తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ గురువారం పుట్టపర్తిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథి నియామక పత్రాన్ని అందజేశారు. రాజకీయ, సామాజిక అంశాలపై మంచి పట్టు ఉండడంతో జిల్లా నాయకుల కృషితో ఈ పదవిని అప్పగించినట్లు ఆయన తెలిపారు. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషి చేస్తానని, అలాగే జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకుల కృషికి పాటుపడతానన్నారు. అలాగే పార్టీకార్యక్రమాల్లో చురుగ్గాపాల్గొని, పార్టీ గెలుపునకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, మాజీ ఎంపి నిమ్మలకిష్టప్ప, మాజీ మంత్రి పరిటాల సునీత, కదిరి నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్, ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌లకుప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రాయల్స్ పీపుల్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ

నూతన క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఆర్‌పిఎఫ్ సంఘం సభ్యులు

కొత్తచెరువు, డిసెంబర్ 29, ప్రభాతవార్త : రాష్ట్ర రాయల్స్ పీపుల్స్ ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డి శేఖర్ రాయల్, కమిటీ సభ్యులు, బలిజకులస్తుల ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిస్కరించారు. కొత్తచెరువు మండల కేంద్రంలోని సోమేశ్వర స్వామి ఆలయంలో బలిజకులస్తుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాయల్స్ పీపుల్స్ ఫ్రంట్ అధ్యక్షులు రెడ్డి శేఖర్ రాయల్ విచ్చేశ్శారు. తొలుత శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బలిజలు, కాపులు, మున్నూరు కాపులు, ఒంటరులు అంతా ఐకమత్యాంగా ఉండాలన్నారు. జనాభాలో 25 శాతం ఉన్న బలిజలకు బిసి రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బలిజలు వెనుకబాటుతనంగా ఉన్నారని, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలనా ఆయన ఆకాంక్షించారు. ఆర్‌పిఎఫ్ నూతన కమిటీ సభ్యులకు నియామకపత్రాలు అందజేశారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఆర్‌పిఎఫ్ అధ్యక్షులుగా పూలశివప్రసాద్, కొత్తచెరువు అధ్యక్షులు దొడ్డిగంట నరేంద్ర భూపతి, పుట్టపర్తి మండల అధ్యక్షులు రెడ్డిపల్లి మారుతి, అమడగూరు మండల అధ్యక్షులు సాదిలి నాగభూషణ్, నల్లమాడ అధ్యక్షులు మల్లికార్జునలకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగనాథస్వామి, బలిజకులస్తులు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాలు ఢీకొని ఇరువురికి గాయాలు

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులు

కొత్తచెరువు, డిసెంబర్ 29, ప్రభాతవార్త : మండల పరిధిలోని అచ్చమ్మబాయి వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన సంఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ కె.ఎం.లింగన్న అందించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పోతులకుంట గ్రామానికి చెందిన రమేష్ కొత్తచెరువుకు ద్విచక్రవాహనంలో వస్తుండగా వెనుక వైపు నుండి పెనుకొండ మండలం కొండంపల్లి గ్రామానికి చెందని లోకేష్, రమేష్ అనే వ్యక్తులు మరో ద్విచక్రవాహనంలో వచ్చిన ఢీకొన్నారు. ఈ సంఘటనలో లోకేష్‌కు తలకు బలమైనగాయం కాగా, రమేష్‌కు కాలు ఫ్యాక్చర్ అయ్యింది. వారిరువురీని హుటా హుటిన 108లో పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.ఎం.లింగన్న తెలిపారు.

కందూకూరు ఘటనపై తీవ్ర మనస్థాపం వ్యక్తం చేసిన తెదేపా నాయకులు

కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పిస్తున్న తెదేపా నాయకులు

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో కందుకూరు నందు జరిగిన ఘటనలో మృతి చెందిన తెదేపా నాయకుల మృతికి శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని తెదేపా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ కార్యాలయం నందు తెదేపా నాయకులు తీవ్ర మనస్థాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఈ సంఘటన జరగడం చాలా బాధాకరమని, టిడిపి చరిత్రలో ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ ఎదురుకాలేదన్నారు. మృతుల కుటుంబాలకు చంద్రబాబు నాయుడు రూ.10 లక్షల ఆర్థికసహాయం ప్రకటించారని, ఆ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ టిడిపి విభాగం కార్యదర్శి మహమ్మద్ రఫీ, నియోజకవర్గం అధికార ప్రతినిధి తలమర్ల మారుతి రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీరామ్‌నాయక్, తిరుపాల్, బేకరీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

పుట్టపర్తిరూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త

విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న దృశ్యం

పుట్టపర్తి పట్టణ పరిధిలోని ఎనుములపల్లి ఉన్నత పాఠశాల యందు 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన శ్యాంసంగ్ ట్యాబ్‌లను బైజూస్ కంటెంట్ అప్‌లోడ్‌చేసి అందించడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ప్రధానోపాధ్యాయులు ఎం.మోహన్‌బాబు, వార్డు కౌన్సిలర్ నాగమణి, వైఎస్ఆర్‌టిఎఫ్ ప్రధాన కార్యదర్శి పి.వి.రమణారెడ్డి, గోపాల రెడ్డి, నారాయణ, ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయులు హర్షవర్ధన్ రెడ్డి, రాధాకృష్ణ, భావిరెడ్డి, విశ్వనాథ్, చంద్రశేఖర్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, రూ.15 వేలు విలువ చేసే ట్యాబ్‌లను విద్యార్థులకు అందించడం జరిగిందని, జాగ్రత్తగా ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాడు-నేడు క్రింద దాదాపు కోటి 50 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలియజేశారు.

ఎపిటిఎఫ్ డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

ఎపిటిఎఫ్ డైరీని ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

పుట్టపర్తిరూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త : శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎపిటిఎఫ్) 2023 డైరీ మరియు క్యాలెండర్‌లను ఆవిష్కరించినట్లు ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్‌కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎపిటిఎఫ్ గత 75 సంవత్సరాలుగా ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర, విద్యారంగ అభివృద్ధికి, విద్యారంగ పరిరక్షణకు చేస్తున్న కృషిని తెలియజేయగా, కలెక్టర్ అభినందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షి, ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్‌కుమార్, రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ బి.కె.ముత్యాలప్ప, జిల్లా గౌరవాధ్యక్షులు పి.వి.మాధవ, అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జె.త్రిమూర్తి, జిల్లా సబ్ కమిటీ సభ్యులు ఆర్.చంద్ర, రవీంద్రరెడ్డి, పి.శ్రీనివాసులు, అంజనమూర్తి, నాగేశ్వరీ, ముఖ్యనాయకులు చంద్రకళ, హరిప్రసాద్, రాజశేఖర్, నాగరాజు, రఫీ, చంద్ర శేఖర్, విశ్వనాథ్, నాగభూషణ, కె.చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కందుకూరి కార్యకర్తలు మృతి సంఘటన భాధాకరం...

- టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్

శ్రద్ధాంజలి ఘటిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్‌తో పాటు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు.

గుంతకల్లు, డిసెంబర్ 29 ప్రభాతవార్త : తమ పార్టీ అధినేత చంద్రబాబు బుధవారం నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా కందుకూరు ప్రాంతంలో జరిగిన రోడ్‌షో కార్యక్రమంలో చోటుచేసుకున్న తొక్కిసలాట కారణంగా ప్రమాదవశాత్తు 8మంది కార్యకర్తలు మృతి చెందిన సంఘటన భాధాకరమని టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గురువారం ఆయన తన కా ్యంపు కార్యాలయంలో ఆయన అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యకర్తలు, శ్రేణులతో సమీక్షించి జరిగిన సంఘటనపై విచారం వ్యక్తం చేస్తూ మృతి చెందిన కార్యకర్తలకు శ్రద్ధా ంజలి ఘటిస్తూ రెండు నిమిషాలు మౌనపాటించారు. తదుపరి ఆయన విలేఖరుల సమావేశం ఏర్పాటుతో కార్యకర్తల మృతిగా జరిగిన సంఘటన పట్ల తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. తమ అధినేత చంద్రబాబు పర్యటనలో ప్రజాగర్జనగా పాల్గొంటున్న తీరు పట్ల ఆనందంగా ఉందని, ఈక్రమంలో కార్యకర్తలు తమ ఆనందాన్ని వ్

03ATP29_03ATP29.qxd 29-12-2022 PM 11:32 Page 1

దర్భశయనంకు చం.స్పందన జీవన సాఫల్య పురస్కారం

అనంతపురం, డిసెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

మట్టిని తన చెమటతో, నెత్తురుతో హరితమయంచేస్తున్న రైతుల పక్షం వహించి పది కవితా సంపుటాలను వెలువరించి రైతు కవిగా ప్రసిద్ధులైన దర్భ శయనం శ్రీనివాసాచార్యకు 2021వ సంవత్సరానికి స్పందన అనంత కవుల వేదిక చం.స్పందన జీవన సాఫల్య పురస్కారంను ప్రకటించింది. ఈ సందర్భ ంగా అనంతపురం వేదిక స్పందన ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖర శాస్త్రి తెలియజేస్తూ.. ఎప్పటి కప్పుడు స్వీయ విమర్శకు గురి చేసుకుని మళ్లీ తనను తాను అక్షరాల హరిత కాంతిలో నిలబెట్టుకుంటున్న నిబంద్ధకవి దర్భశయనం, ప్రపంచీకరణలో సమాజం పోగొట్టుకుంటున్న మనిషితనాన్ని, పత్ర హరితా న్ని, పరాగాన్ని, తిరిగి పొందడానికి చేసే పోరాటం ఈయన కవిత్వం అంతా పరుచుకుని ఉంటుంది. తన కవిత్వంలో రూప పరంగా సరళత, ప్రయోగ శీలత భావపరంగా గాఢత సాధజంచిన ప్రముఖ కవి దర్భశయనంకు త్వరలో స్థానిక ప్రభుత్వ కళాశాలలో జరగనున్న సభలో చం.స్పందన 2021 జీవన సాఫల్య పురస్కారంను ప్రధానం చేస్తారని స్పందన అనంత కవుల వేదిక అధ్యక్షులు టి.రాజారామ్, ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖర్ శాస్త్రి సంయు క్తంగా ఒక ప్రకట నలో తెలియజేశారు.

కవిగా కొనసాగుతూ, బ్యాంకు ఉద్యో గిగా బాధ్యతలు నిర్వహిస్తూ, అరవై వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భం గా అందజేస్తున్న ఈ పురస్కారం కింద నగదు బహుమతి తోపాటుగా జ్ఞాపిక, దుశ్శాలువతో కవి సత్కారం జరుగుతుందని స్పందన అనంత కవుల వేదిక ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖర్ శాస్త్రి తెలియజేశారు. ఈ సందర్భంగా దర్భశయనం కళాశాల విద్యార్థుల నుద్దేశించి బతుకే ఒక కళ అనే అంశంపై ముచ్చటిస్తారని నిర్వహ కులు తెలియజేశారు. మట్టి మీద, మనషి మీద, రైతాంగం మీద, వెళ్లచెమట, నెత్తురు లోకాన్ని ఆకు పచ్చగా బతికించడం మీద అపారమైన కవిత్వాన్ని వెలువరించిన దర్భశయంకు జీవన సాఫల్య పురస్కారం ప్రకటించడం పట్ల ఉభయ రాష్ట్రాలకు చెందిన పలువురు సాహి తీవేత్తలు హర్షం వెలిబుచ్చారని అనంతపురం వేదిక స్పందన ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖర శాస్త్రి తెలియజేశారు.

శ్రీ చైతన్య విద్యా సంస్థలో అంగరంగ వైభవంగా స్పోర్ట్స్ మీట్ ఇనాగురేషన్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

స్థానిక కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ ఇనాగరేషన్ వేడుకలు అంబరాన్ని అంటే విధంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజిఎం సుబ్బారెడ్డి మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రమణారెడ్డి, టూ టౌన్ ఎస్ఐ శ్రీనివాసులు హాజరయ్యారు. విద్యుర్థులందరూ వీరికి పుష్ప గుచ్చాలు బొకేలతో సాధారణంగా ఆహ్వానం పలికారు. తదుపరి విచ్చేసిన అతిథులతో ఫ్లాగ్ ఐస్టింగ్, క్రీడా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. స్పోర్ట్స్ డే సందర్భంగా విద్యార్థుల హౌస్ వైస్ మార్చ్ ఫాస్ట్, సాంస్కృ తిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అడిషనల్ కమి షనర్ రమణారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం పుస్తకాలకు మాత్ర మే పరిమితం కాకుండా క్రీడలలో కూడా తమ ప్రతిభను చాటాలని తెలిపారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. చదువుతోపాటు ఆటల్లో కూడా జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా తయారు కావాలని పిలుపునిచ్చారు. టూ టౌన్ ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ.. అన్ని రంగాలత ోపాటు క్రీడా రంగం యొక్క ఎంతో అవసరం దేశానికి, ప్రపంచానికి ఎంతో ఉందని తెలి పారు. అనంతరం అతిథుల చే తుల మీదుగా విద్యార్థులకు బహు మతి ప్రధ్బానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబ స్సుం శాంత పర్వీన్ భాను, కో ఆర్డినేటర్లు శ్రీనివాసరావు, ఛత్రిరు మలేష్, డీన్లు అప్పల నాయుడు, రిషిబాల గంగాధర్ చంద్ర మోహన్, ఏఓ గోపాల్, డాన్స్ మాస్టర్లు మధు, విష్ణు, పిటిలు హసేన్, సురేష్, భోజరాజు, విశ్వనాథ్, ఉషా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టూ టౌన్ ఎస్ఐ శ్రీనివాసులు

సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందాలి..ఎంపిపి

బుక్కరాయసముద్రం డిశంబర్ 29 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టా త్మకంగ చేపట్టిన నవరత్నాల్లో భాగంగ ప్రజలకు అందిస్తున్న సం క్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద వారికి అందాలని ఎంపిపి సునీత అన్నారు.గురువారం బుక్క రాయ సముద్రం మండల పరిది లోని కొర్రపాడు గ్రామ సచివాల యంను ఆకస్మికంగ తనిఖిచేశారు.ఈ తనిఖిలో భాగంగా సచివాలయం లోని పలు రికార్డులను తనిఖిచేశారు.అనంతరం వారు సచివాలయం సిబ్బందితో మాట్ల డుతు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వారు తెచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాల న్నారు.ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పకోరా దన్నారు.అర్హత ఉన్న ప్రతి పేదవాడి గడపకు పథకాలు అందేలా సచివాల యం సిబ్బంది పర్యవేక్షణ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి సునీత తోపాటు వైసిపి నాయకులు నాగభూ షణ, నాగ,రాము,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఎంపిపి సునీత

ప్రజలకు మెరుగైయిన వైద్యసేవలు అందించాలి చైర్‌పర్సన్

బుక్కరాయసముద్రం, డిశంబర్ 29 ప్రభాతవార్త

ఆసుపత్రి కి వస్తున్న రోగులకు మెరుగైయిన వైద్యసేవలు అందిం చాలని చైర్‌పర్సన్ ఎంపిపి సునీత పేర్కొ న్నారు.గురువారం బుక్కరా య సముద్రం మండల పరిదిలోని కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు వైద్యసే వలు అందించడానికి అవసం మైన ఔషధములను అవసరమైన పరిక రాలను కొనుగోలుచేయడానికి కమిటి తీర్మాణం జరిగింది. కొర్రపాడు గ్రామా నికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు భాస్కర్‌రెడ్డి రక్త హీనతతో ఉన్న గర్భవతులకు ఐరన్ సుక్రోజ్ ఇన్యూషన్ కొరకు 500 నార్మల్ సెలైన్ బాటిల్ విరాలంగ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు మెడికల్ ఆఫీసర్ శ్రీహర్షి,వినోద్, భాస్కర్‌రెడ్డి, అగ్రహారం సర్పంచు భాగ్యమ్మ,రోటరీపురం నాగభూషణ, తదితరులు పాల్గొన్నారు.

కమిటి సమావేశంలో పాల్గొన్న చైర్‌పర్సన్

కొత్త సంవత్సరం ఐక్యతకు చిహ్నం కావాలి

అనంతపురం, డిసెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం జిల్లా కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మా జీ శాసన మండలి సభ్యులు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయ కులు డా.గేయానంద్ 2023 సంవత్సరానికి సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరు ఐక్యతకు సంకేతంగా నిలబడాలని అన్నారు. కుల,మత విబేదాలకు లోనుకాకుండా ఉండాలని, అందరూ పరస్ప ర అవగాహనతో మెలగాలని అన్నారు. సైన్స్‌కు సంబంధించిన విషయాలను మాట్లాడుతూ.. సైన్స్ ప్రజలందరూ ఒక్కటేననిచెపుతుందన్నారు. కాబట్టి అం దరూ ఆ విధంగా నూతన సంవత్సం జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక ర్తలందరికీ డైరి చాలా ముఖ్య మైందనిచెబుతూ, క్యాలెండర్, డెరీలను ఆవిష్క రణ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు సాకే భాస్కర్, కంచె లక్ష్మినారాయణ, నగర అధ్యక్ష, కార్యదర్శిలు ముత్యాలన్న గాంగేనాయక్ జిల్లా కోశాధికారి రామిరెడ్డి, ఆడిట్ కన్వీనర్ జీలాన్ జెవివి కార్యకర్తలు లక్ష్మినారాయణ, నీలకంఠం హాజరయ్యారు.

క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న జనవిజ్ఞాన వేదిక నేతలు

మృతిచెందిన వారికి నివాళులు అర్పించిన టీడీపీ నేతలు

మృతిచెందిన వారికి నివా ళులర్పిస్తున్న టీడీపీ నేతలు

శింగనమల, డిసెంబర్ 29 ప్రభాతవార్త

టీడీపీ జాతీయ అధ్యక్షులు నారాచం ద్ర బాబునాయుడు కందుకూరు పర్యటనలో భాగంగా తొక్కిసలాటలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు శింగనమల మం డలం టీడీపీ నాయకులు దాసరి గం గాధ ర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప గురు వారం మంగళగిరి తెలుగు దేశం పార్టీ కేం ద్ర కార్యాలయంలో నివాళులు అర్పిం చారు.తొక్కిసలాటలో చనిపోయిన వారి కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వారి కుటుం బాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

శ్రీ చైతన్య సి అండ్ ఎం బ్యాచ్ క్యాంపస్‌లో ఘనంగా స్పోర్ట్స్‌డే వేడుకలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

.స్థానిక కమ్మభవన్ సమీపం లో గల శ్రీ చైతన్య సి అండ్ ఎం డే స్కూలర్ క్యాంపస్‌లో స్పోర్ట్స్‌డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ఏజిఎం సుబ్బారెడ్డి, నాల్గవ పట్టణ పోలీ స్‌స్టేషన్ సిఐ జాకీర్ హుస్సేన్, నాల్గవ పట్టణ ఎస్సై చంద్రశేఖర్ హాజరై జ్యోతిప్రజ్వలన గావించి పతాకా విష్కరణ చేశారు. అనంతరం ఒలం పిక్ టార్చ్‌ను వెలిగించి విద్యార్థుల చేతుల మీదుగా స్పోర్ట్స్ డే వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఏజిఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులపైనే కాకుండా ఆటలపై కూడా దృష్టి సారించి తమ మేధస్సును మరింతగా పెంచుకోవాలని సూచించారు. సిఐ జాకీర్ హుస్సేన్ మాట్లాడు తూ.. ప్రతి విద్యార్థి తమ దేహదారు ఢ్యాన్ని క్రమ శిక్షణమైన ఆటల ద్వారా పెంపొందించుకోవాలని అలా చేయడం వలన వ్యక్తిత్వ వికాసం పెరుగుతు ందని, ఈ వికాసం చదువుతో మంచి నైపుణ్యాన్ని పెంపొందించు కోవడానికి దోహదం చేస్తుందని కావున విద్యార్థులు వ్యాయామాలుచేసి ఆరోగ్యంతో ఉం డాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథ్, అకాడమిక్ కోఆర్డి నేట ర్ రాధాకృష్ణనాయుడు, డీన్‌లు శ్రీనివాసరెడ్డ, సిరా జుద్దీన్, పిఈటి రవిరా జా, సింధు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాగడా వెలిగించి ప్రారంభిస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయి ప్రో కబడ్డీ పోటీలలో 3వ స్థానం సాధించిన అనంతపురం విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయివిజ్ఞాన్ పాఠశాల విద్యార్థు లు ఈ నెల (డిసెంబర్) 2, 3 తేదీలలో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ప్రో కబడ్డీ లీగ్‌లో పాల్గొన్నారు. విద్యార్థులు ఎం. సాయ్‌కుమార్, పి.కుళ్లాయి స్వా మి, పి.యశ్వంత్, ఎం.రాజేష్, ఎ.పరుశురాం, డి.దామోదర్, యన్.కౌశిక్, సి.భరత్, ఎస్.చరణ్ చక్కగా ఆట తీరును ప్రదర్శించి 3వ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. పాఠశాల డైరెక్ట ర్లు సి.కరుణాకర్‌బాబు, ఎంపి.శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జి.లావణ్యరామ్, పిఇటి సిఇ వన్నూర్ స్వామి అభినందించారు. అలాగే వి ద్యార్థులు తల్లిదండ్రులు కూడా అభినందించడం జరిగింది. సాయివిజ్ఞాన్ పాటశాలలో విద్యతోపాటు క్రీడలలో కూడా విద్యార్థులను ప్రోత్సహప రుస్తున్నామని కొనియాడారు.

సర్టిఫికెట్లను చూపుతున్న విద్యార్థులు

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు ఘన సన్మానం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

అనంతపురంజిల్లా గ్రంథాలయ సంస్థ మొట్టమొదటి మహిళా చైర్మన్, రాష్ట్ర చైర్మన్ల ఫోరం అ ధ్యక్షులు జిల్లా గ్రంథాలయ చైర్మ న్ ఎల్ఎం. ఉమామోహన్‌రె డ్డి పదవీ బాధ్యతలు స్వీకరించి సం వత్సరం కాలం పూర్తి అయిన సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం ఘన ంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్దయర్శి రమ, ఉద్యోగ సంఘం నా యకులు మాట్లాడుతూ.. గ్రంథాలయాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకె ళ్తున్న ఉమా మోహన్‌రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా రావడంతోనే చాలా కాలంగా కోర్టులో పెండింగ్‌లో ఉన్న రెగ్యులర్ నిబ్బంది పోస్టుల నియా మకం జరిగిందన్నారు. అనతి కాలంలోనే అభివృద్ధి పథంలో నడుపుటకు కృ షి చేస్తూ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అభివృద్ధి ప థంలో నడిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్‌రెడ్డి, ఉద్యోగ సంఘ ం నాయకులు, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఉద్యోగులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న చైర్‌పర్సన్ ఎల్ఎం ఉమామోహన్‌రెడ్డి

కోల్డ్‌స్టోరేజ్ నిర్మాణంనకు భూమిపూజ

ఆత్మకూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని తోపుదుర్తి గ్రామ ంలో ఉద్యానశాఖ ఆధ్వర్య ంలో రైతుల కోసం కలెక్షన్ సెంటర్, కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహి ంచారు.గురువా రం పి.యాలేరు సొసై టి అధ్యక్షులు ఆత్మారాంరెడ్డి చేతుల మీదగా కోల్డ్ స్టోరేజ్ నిర్మాణంనకు భూమిపూజ నిర్వహించారు.ఈ సంద ర్భంగా జిల్లా ఉద్యాన అధికారి రఘునా థ్‌రెడ్డి,ఆత్మరాంరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు స్వశక్తి రైతుల ఉత్పత్తిదారుల సంఘం వారికి ఉద్యాన శాఖ ద్వారా మంజూరైనా కలెక్షన్ సెంటర్ రొరకు భూమిపూజ కార్యాక్రమం చేయడం జరిగిందన్నారు.మూడు వందలు నుండి వెయ్యి మంది రైతులు సభ్యులుగా మారి రైతు ఉత్పత్తిదారులు సంఘాలు ఏర్పాటు చేసుకుంటే ఉద్యానశాఖ ద్వారా రైతులు వారి ఉత్పత్తిని మార్కెటింగ్ చేసుకోవడం కోసం కలెక్షన్ సెంటర్,కోల్డ్‌స్టోరేజ్‌లకు ప్రభుత్వం 75 శాతం రాయితీ ఇస్తుందని,దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానశాఖ అధికారులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి రత్నకు మార్,సర్పంచ్ ఓబుళేసు, ఎంపిటిసి పోతులయ్య,కార్డ్ ప్రతినిధి నిర్మల, ఆర్‌బికె అధికారి దాదా వలి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న ఆత్మారాంరెడ్డి, అధికారులు

ఎంఎస్ రాజు స్థాయి తెలుసుకుని మాట్లాడు

- దళితులకు ద్రోహంచేసిన పార్టీ టీడీపీ - దళితులకు క్షమాపణ చెప్పే లోకేష్ యువగళం ప్రారంభించాలి - ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ

అనంతపురం సిటీ, డిసెంబర్ 29 ప్రభాతవార్త

వైసీపీ మంత్రులపైన, నేతలపైన మాట్లాడే నైతికత టీడీపీ నాయకులు ఎంఎస్ రాజుకు లేదని, నోరు అదుపులో పెట్టుకుని తన స్థాయి ఏమిటో తెలుసుకుని ఎంఎస్ రాజు మాట్లాడాలని, ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవ ంతం మంజుళ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పెన్నోబిళేసులు సూచించారు. జిల్లావైకాపా కార్యాలయంలో గురువారం వారు విలేకర్ల సమావేశ ంనిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి దళితుల సంక్షేమం, అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నార న్నా రు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పద కాల వల్ల ప్రతి దళిత కుటుంబానికి గడప వద్దకే సంక్షేమ పథకాలు అం దుతున్నాయన్నారు. దళితులకు ఏదైనా ద్రోహంజరిగింది అంటే అది తెలుగు దేశం పార్టీ పాలనలోనే అన్నారు. అంతేకాకుండా వైసీపీ ప్రభుత్వంలో దళి తులకు ప్రత్యేక గుర్తింపు దక్కుతోందని రాజకీయ ప్రాధాన్యత దక్కుతో ందని మూడున్నరేళ్ల పాలనలో అనేక మంది దళితులకు ఉన్నత పదవులు దక్కడమే ఇందుకు నిదర్శనమన్నారు. వైసీపీ పాలనలో గౌరవం దక్కితే టీడీపీ పాల నలో అవమానాలు దక్కాయని పేర్కొన్నారు. టీడీపీపాలనలో దళి తుల పట్ల అత్యున్నత పదవుల్లో ఉన్న వారే కించ పరిచేలా వ్యాఖ్యలు చేస్తే ఎంఎస్ రాజు ఎందుకు ఖండించలేకపోయారని వారు ప్రశ్నించారు. దళితులకు టీడీపీ పాలనలో జరిగిన అన్యాయంపై నారా లోకేష్ క్షమాపణ చెప్పిన తర్వాతనే తన పాదయాత్ర నుచేపట్టాలని లేదంటే అడ్డుకు ంటామని వారుస్పష్టం చేశారు. వైసీపీ పాలనలో దళజతులకు జరిగిన అభివృద్ధి టీడీపీ పాల నలో జరిగిన అభివృద్ధిపై దమ్ము ంటే ఎంఎస్ రాజు చర్చకు రావాలని వారు సవాల్ విసిరారు. ఎం ఎస్.రాజు చరిత్ర జిల్లా వాసులకు తెలుసని, ఇప్పటికైనా ఆయన గత చరిత్ర తెలుసుకుని నోరు అదుపులో పెట్టుకుంటే బాగుంటుందని లేదంటే జిల్లాలోని దళితులే ఆయనకు బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు.

మాట్లాడుతున్న ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ

రాబోవు ఎన్నికల్లో టిడిపి ఓడిపోవడం ఖాయం

-నాపై ఓ పత్రికలో వచ్చిన కథనాలు అవాస్తం మాజీ మంత్రి కాలవ ఎంతటికైనా తెగిస్తాడు - ప్రభుత్వ విప్ కాపు

రాయదుర్గం, డిసెంబర్ 29 ప్రభాతవార్త)

రాయదుర్గంలో కాలవ శ్రీనివాసులు, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఓడిపో వడం ఖాయమని రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి నాయకులు ఓడిపోతామని వైసీపీ అభ్యర్థులు, నాయకులు పైన ఓ మీడియాను అడ్డు పెట్టుకుని విషం చిమ్ముతు న్నారన్నారు. ఇలాంటి దాపరింపులు రాయదుర్గంలో నాపైన ఓ మీడియాలో కిరాతక వ్యక్తిగా చిత్రీకరిస్తూ ప్రచారం చేసు న్నారన్నారు. ఇది అత్యంత నీచమని చట్టపరమైన చర్యలు తీసుకోవాల న్నారు. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు అంటగట్టించడమే కాకుండా ఎల్లో మీడియా ఆంధ్రజ్యోతి పాత్రికేయులను కొట్టించి నాపై మోపే ఆవకాశాలు ఉన్నాయని. కావునా పోలీసు పాత్రికే యు లకు రక్షణ కల్పించాలని పోలీ సులకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఈ సందర్భ ంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో వైసీపీ నాయక ులు ఉపేంద్రరె డ్డి, రాయదుర్గం పట్టణ వైసీపీ కన్వీనర్ ముస్తాక్ మునిసిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాస్‌యాదవ్, వలిబాషా, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాపు

తొక్కిస లాటలో మృతి చెందిన వారి కుటుంబాలకు సానుభూతి తెలిపిన డేగల

శింగనమల, డిసెంబర్ 29 ప్రభాతవార్త

టీడీపీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు కందుకూరు పర్యటనలో భాగంగా తొక్కిస లాటలో మృతి చెందిన వారి కుటుంబాలకు అనంతపురం తెలుగు దేశంపార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి తన ప్రగా ఢ సానుభూతిని తెలియజేశారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా తోపులాటలో 8 మంది టీడీపీ కార్యకర్తలు అదుపు త ప్పి కిందపడి చనిపో వడంతో వారి కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, గాయపడ్డ వారికి అండగా ఉంటామన్నా రు. టీడీపీ కుటుంబ సభ్యులు ప్రమాద వశాత్తు మృతి చెందడం పార్టీకి తీరని లోటని ప్రమాదంలో గాయపడిన వారు కూడా త్వరలో కోలుకోవాలని ఆకాంక్షించారు.

డేగల కృష్ణ మూర్తి

సంక్షేమం.. అభివృద్ధిపైనే సీఎం జగన్ దృష్టి

మొదటి పేజి తరువాయి... ప్రభుత్వానికి అడుగడుగునా అవరోధాలు సృష్టించేలా ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయన్నారు. అందులో భాగంగానే పెన్షన్ల రీ వెరిఫికేషన్‌ప్రక్రియ కొనసాగుతుంటే పింఛన్లురద్దు చేస్తున్నారని లబ్దిదారుల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అర్హులు ఎవరికీ పింఛన్లు ఆగవని ఆయన స్పష్టం చేశారు. నూతనంగా పెన్షన్లుకూడా జనవరిలో మంజూరు అవుతున్నాయన్నారు. ప్రతిపక్షాల విమర్శలు తిప్పికొట్టేలా నూతనంగా నియమితులైన కన్వీనర్లు, జనవరిలోనియమితులైన గృహసారథులతో కలిసి ఇంటింటికీ వెళ్లి మనం చేస్తున్న మంచిని వివరించాలన్నారు. కార్యకర్తలే పార్టీకి బలమని, కార్యకర్తల కష్టం వల్లే 2019 ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించిందన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, రాష్ట్రఉర్దు అకాడమి చైర్మన్ నదీమ్ అహ్మద్, నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, మాజీ మేయర్ రాగే పరుశురామ్, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గౌస్‌బేగ్,జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, వైసీపీ నేత బిసి రమేష్‌గౌడ్, కార్పోరేటర్లు చవ్వా రాజశేఖర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, సైఫుల్లా బేగ్, లీలావతి, సంపంగి రామాంజినేయులు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం చేస్తున్న మేలు ప్రతి గడపకూ తీసుకెళ్లాలి

మొదటి పేజి తరువాయి... చెన్నేకొత్తపల్లి మండల కేంద్రాలో జడ్పిటిసి పాఠశాలల్లో విద్యార్థులకు ట్యాబ్‌లనుపంపిణీ చేశారు.

ఏడు గుర్రాలపల్లిలో టిడిపి నుంచి వైఎస్‌ఆర్‌సిపిలో చేరిక :

రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లిలో తెలుగు దేశం పార్టీకి చెందిన 20 కుటుంబాలు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస ఆర్‌సిపి పార్టీలో చేరారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గంలో ప్రశాంత వాతావం ణం నెలకొందని వారు పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. ఇందుకు ఆకర్షితులయ్యే తాము వైసీపీలో చేరుతున్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, వైస్ ఎంఎ పిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు, కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, అధికారులు పాల్గొన్నారు.

పేపర్‌యాడ్స్‌కే పరిమితమైన రాష్ట్రాభివృద్ధి

మొదటి పేజి తరువాయి... వ్యక్తంచేశాడన్నారు.సియం జగన్ చెన్నేకొత్తపల్లికి వచ్చి ఆర్భాటంగా ఇన్సూరెన్స్ ఇస్తామని బటన్‌నొక్కి వెళ్లార ని,ఇప్ప టికి అర్హులైన రైతులకు ఇన్సూరెన్స్,పంట నష్టపరిహారం దక్కలేద న్నారు.టమోట రైతన్న 2 లక్షలు పెట్టుబడి పెట్టి పంట సాగుచేస్తే అతివృష్టి, అనావృష్టితో దిగుబడి లేక,వచ్చిన పంటకు సరైనా రేటులేక అప్పులుపాలై నామని మహిళ రైతు బోరున ఏడుస్తు ఆవేదన తెలిపిందన్నారు .రైతులకు నాణ్యమైన విత్తనాలు ఇస్తున్నాం,గిట్టుబాటు ధర కల్పిస్తున్నామని వైఎస్‌ఆర్ ప్రభుత్వం గొప్పచేపుతుంది కాని వాస్తవంగా రైతులకుమేలు చేసింది లేదని మండిపడ్డారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 నుంచి 50 వేలు రూపాయాలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.నెల్లూరు జిల్లా కందుకూరులో ఘటనలో జరిగిన మరణాలును కూడా రాజకీయం చేస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత మండిపడ్డారు. పరిటాల శ్రీరాం మాట్లాడుతూ రాప్తాడు నియోజవర్గంలో రైతులు,మహిళలు, నిరుద్యోగులు ఎవర్ని కదించిన తమకు ఇదేం ఖర్మ అంటున్నారని పరిటాల శ్రీరాం పేర్కొన్నారు.డైరీ నిర్మాణం పేరుతో మహిళలకు తీవ్ర అన్యాయం చేసిన ఘనత ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికే దక్కుతుందన్నారు.మహి

04ATP29_04ATP29.qxd 29-12-2022 PM 11:36 Page 1

సంక్షేమ రథసారథులు వాలంటీర్లు

- 175 అసెంబ్లీ స్థానలో వైసిపి విజయబావుటా ఎగురవేస్తాం - సంయుక్త సమావేశంలో ఎమ్మెల్యే దుద్దుకుంట

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 29, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవే స్తున్న రథసారథులు వాలంటీర్ల అని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి వాలంటీర్ల సేవలను కొనియాడారు. స్థానిక తహశీల్దార్ కార్యాల యం ఆవరణం లో గురువారం నల్లమాడ, ఓడీచెరువు, అమడగూరు మండా లాల వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లతో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సంయుక్త సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మాట్లాడు తూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన హామీలను వాలంటీర్లు ద్వారా నేరుగా లబ్దిదారులకు చేర్చుతున్నారన్నారు. ప్రజలకు సేవలు మరింత పారదర్శంగా ఉండేందుకు కన్వీనర్లుగా ముగ్గురు వ్యక్తులను నియమించడం జరిగిందని, వీరిని వాలంటీర్లకు అనుసంధానం చేసి ఒకరిఒకరు సమన్వయంతో జగనన్న చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి స్పష్టం చేశారు.

ఈ వ్యవస్థల ద్వారా నాలుగు లక్షల మంది పైచిలుకు నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఎంపిక చేసి వారి ధరికి లబ్ధి చేకూరే విధంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తోం దన్నారు. ముఖ్యమంత్రి చెప్పి న హామీలను ప్రజలకు చేరువ చేయడానికి వాలం టీర్ల ప్రాము ఖ్యత చాలా కీలకంగా మారిం దన్నారు. ప్రతి కుటుంబం యొ క్క సమాచారాన్ని సేకరించి ఎవరు ఎ పథకానికి అర్హత కలిగి ఉన్నారో తక్షణమే చెప్పగ లిగిన సత్తా వాలంటీర్లకే ఉంద న్నారు. ఈ వ్యవస్థను మరింత బలపరుస్తూ మరో కొత్త వ్యవస్థ అయిన సచివాలయ కన్వీనర్ వ్యవస్థను ముఖ్యమంత్రి తీసుకు వచ్చాడని వీరిరువురు సమన్వయంతో పనిచేయాల్సి ఉందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒకరూ సైనికునిల్లా పనిచేసి 175 అసెంబ్లీ స్థానాల్లో వైసిపి అభ్యర్థలను గెలిపించి జగన్‌కు కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా మండల కన్వీనర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

తెలుగు దేశం జెండా ఎగురవేస్తాం

- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి - 14, 15వ డివిజన్‌లో జన హారతుల మధ్య పర్యటన

అనంతపురం అర్బన్,
డిసెంబర్ 29 ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ జెండా ఎగురవేస్తామని అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. గురువారం ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా భారీగా హాజరైన జనసం దోహం మధ్య నగరంలోని టవర్‌క్లాక్ దగ్గర ప్రారంభమై 14, 15వ డివిజన్ లలో పర్యటించారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి అంటూ జన సందోహం మధ్య అర్బన్ ఇన్‌చార్జ్ ప్రభాకర్ చౌదరి ప్రజలకు కరపత్రాలు అందిస్తూ.. ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేశారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు మా ఓటు నీకే అంటూ పేర్కొన్నారు. మరొకవైపు కార్యకర్తలు సైకో రాజ్యం పోవాలి.. సైకిల్‌పాలన రావాలి, నిరుద్యోగ సమస్య.. ఇదేం ఖర్మ, పెరిగిన ధరలు, ఇదేం ఖర్మ, చెత్త పన్ను ఇదేం ఖర్మ, పెంచిన చార్జీలు, ఇదేం ఖర్మ అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినదించారు. స్థానిక ప్రజలు పెరిగిన ధరలు, కరెంటు చార్జీలు, వంట గ్యాస్ ధరలతో బతకలేకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సార్ ఈ ప్రభుత్వంలో బతకలేకున్నామని తోపుడు బండ్ల వ్యాపారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పాలన గాడిలో పెట్టాలంటే ఒక్క తెలుగు దేశం ప్రభుత్వంతోనే సాధ్యమని, ప్రజలు వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిని చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో దాదాపు ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్స రాలవుతోందని, నగరంలో తట్టెడు మట్టి కూడా వేసిన పాపాన పోలేదని పేర్కొన్నారు. నగరంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి , తాగునీటి పథకం, పిటిసి స్టేడియం, ఎన్టీఆర్ మ్యూజియం, శిల్పారామం, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఆరువేల టిడ్కో ఇల్లు నిర్మాణాలు సాగుతుంటే. గత మూడు సంవత్సరాలుగా వాటిని ఆపివేశారన్నారు. ఇల్లు లేక డబ్బులు వాపసు రాక బాధపడే బాధితులకు బాధ్యులు ఎవరు రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి కాదా అని పేర్కొన్నారు. టవర్‌క్లాక్ వద్ద మార్కెట్ యార్డుతో పాటు ఎన్టీఆర్ మార్గ్ అభివృద్ధి, 13500 రేషన్ కార్డులు, ఎనిమిది వేల పెన్షన్లు, అర్బన్ హౌసింగ్ స్కీం కింద 6వేల ఇల్లు కట్టించామని పేర్కొన్నారు. డ్వాక్రా మహిళల కోసం కమ్యునిటీ హాల్ కడితే చేతకాని వైసీపీ ప్రభుత్వం వాటిని సచివాలయాలుగా మార్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీవర్దన్ మనేమ్మ నగర అధ్యక్షులు మారుతి కుమార్‌గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న, రాష్ట్ర కార్యదర్శిలు ఆదినారాయణ, దేవళ్ల మురళీ జిల్లా అధికార త్రపినిధి సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు డిష్ నాగరాజు, నగర మహిళా అధ్యక్షురాలు, విజయశ్రీరెడ్డి, టిడిపి తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్వప్న, తెలుగు మహిళా అధికార ప్రతినిధి సంగాతేజశ్విని, టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డా.పిఎం లక్ష్మి ప్రసాద్ నగర తెలుగు యువత అధ్యక్షులు బొమ్మినేని శివ, జిల్లా టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు, వెంకటేష్‌గౌడ్, రాష్ట్ర కురబ యాదవ సమన్వయ మెంబరు శివ బాల, మాజీ కార్పోరేటర్లు సరళ రాధాదేవి, జానకీ శ్రీధర్ చంద్రమౌలి, రాజారావు, నటేష్‌చౌదరి, సీసాల శీన, వెంకట కృష్ణ, సుభాష్ చంద్రబోస్, షరీనా హసీనా, గుర్రం నాగభూషణ, షన్ముఖ కూచిహరి, ముక్తియార్ మార్కెట్ మహేష్ గోపాల్‌గౌడ్, సుధాకర్ యాదవ్, బంగినాగ, దళవాయి వెంకట నారాయణ పెద్ద మారెప్ప సిమెంటు పోలన్న కుంచెం వెంకటేష్, మారెప్ప, రాయల్, రఘు చంటి కాకర్ల ఆది శిరీశాల రాంబాబు మనోహర్ పూల బాషా అజీజ్ జేయం బాషా, యన్‌బికె నారాయణస్వామి, రజాక్, బుజ్జి సరిపూటి శ్రీకాంత్, ఈడిగ మారుతిగౌడ్, పరంధామ, శ్రీనివాసచౌదరి, బోయరాము, రవిచౌదరి, గుజ్జల రవికుమార్, సున్నం శ్రీనివాసులు, కుళ్లాయప్ప 47 సుధాకర్‌నాయుడు, కృష్ణవేణి, మహేశ్వరి దేవి, కవిత, గౌసియా, సుజాతమ్మ, రమాదేవి, నాగమ్మ, చల్లా పద్మవత మ్మ, శంకరమ్మ, వెంకటలక్ష్మి, వరలక్ష్మి, శోభ ఆయేష వడ్డే, పరుశురాం, చెరు కుతోట పవన్, బెస్త శంకర్, బెస్త అశోక్, దబ్బర రాజేష్, ముబారక్ షౌకత్, వడ్డే మురళీ తదితరులు పాల్గొన్నారు

ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం లోని దృశ్యాలు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

అమరాపురం, డిసెంబర్ 29 ప్రభాతవార్త

.. ప్రజా సమస్యలను పరిష్కరిచడానికి చక్కటి వేదిక గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అని మండల పరిధిలోని కెంకెర గ్రామం నందు స్థానిక ఎంపిపి కెంకెర ఈరన్న అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పుస్వామి కార్పొరేషన్ చైర్ పర్సన్ నళిని, జెట్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, వైస్ ఎంపిపి కృష్ణమూర్తి, రంజిత్‌కుమార్, సర్పంచ్ తిప్పేస్వామి ఆలయ కమిటి చైర్మన్ మంజునాథ్, శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు రాజేశ్వరీ, శంకర్‌రెడ్డి, గగణలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అదే విధంగా ఎస్సీ కాలనీ నందు త్రాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ లేని కారణంగా తీవ్ర ఇబ్బ ందులు పడుతున్నామని వారు పేర్కొన్నారు. అదే విధంగా జాతీయ ఉపాధి మామీ పథకానికి సంబంధించి బిల్లులు సక్రమంగా రాలేదని కూలీలు ఎమ్మెల్యేకు విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి మాట్లాడారు. ప్రభుత్వం నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకోచ్చిందని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కెంకెర గ్రామానికి చెందిన ఈరన్న ఎంపిపిగా ఉన్నందు వల్ల మీ గ్రామ సమస్యలను పరిష్కరిం చడానికి ఆయన ఎప్పుడూ ముందుంటారని అందుకు మీ సహకారం అవసరమన్నారు. ప్రభుత్వం విద్యా, వైద్య, వ్యవసాయ రంగాలను ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారనా న్నారు. వ్యవసాయ రంగం ద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన లబ్దిని వివరించారు. ఈ కార్యక్రమం నందు డీలర తిప్పేస్వామి, రంగనాథ్, సీనియర్ నాయకులు ప్రసాద్, తిప్పేస్వామి, జెకె. మూర్తి, ఏడిసిసి బ్యాంకు అధ్యక్షులు చిక్కన్న, త్రిలోక్, సిద్దప్ప, రాజు, మంజునాథ్, వాలంటీర్ రంగనాథ్, నరసింహ మూర్తి, మాజీ ఆలయ కమిటి చైర్మన్ గోవిందరాజా,ఎంపిటిసి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గడపగడపలో పాల్గొన్న ఎమ్మెల్యే

సంక్షేమ పథకాలను ప్రజలల్లోకి విరివిగా తీసుకెళ్ళాలి

- సంయుక్త సమావేశంలో ఎమ్మెల్యే, నియోజకవర్గ పరిశీలకులు

తలుపుల, డిశెంబర్ 29 ప్రభాతవార్తః

మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలల్లోకి విరివిగా తీసుకెళ్ళాలని ఎమ్మెల్యే పి,వి.సిద్దారెడ్డి, నియోజకవర్గ పరిశీల కులు నాగభూషణం సంయుక్త సమావేశంలో తెలిపారు.గురువారం స్థానిక మండలకేంద్రంలోని శ్రీ వాసవి కళ్యాణమండపం నందు వాలం టీర్లు,నూతన సచివాలయ కన్వీనర్లకు సంయుక్త సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి లబ్దిదారునుకి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.ఇంకా ఎవరైనా అర్హత ఉండి లబ్ది పొందకుంటే అలాంటి వారిని గుర్తించి సంక్షేమ ఫలాలు అందే విదంగా చొరవ తీసుకోవాలన్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా మన ముఖ్యమంత్రి ప్రతి ఒక్కటి అమలు పరుస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సచి వాలయ కన్వీనర్లను నియమించడం జరిగిందన్నారు. వాలంటీర్లు,కన్వీనర్లు సమన్వయంతో పని చేసి సంక్షేమ పథ కాలను ప్రజలకు వివరించాలన్నారు. సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా అర్హత కలిగిన లబ్దిదారులకు సంక్షేమ పథకాలను అందచేస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ముఖ్యంగా పేదరికాన్ని దూరం చేసేందుకే ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారని తెలి పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఎన్నో మేనిపెస్టోలను పెట్టి ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. జగన్ మోహన్‌రెడ్డిని కించ పరచాలన్న ఉద్దేశంతో బురద జల్లే కార్యక్రమం చేపట్టిం దన్నారు.ప్రజలు 2019 ఎన్నికల్లో ఇచ్చిన తీర్పే 2024 లో ఇస్తారని మళ్ళీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని ఎన్నుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, ఎంపిపి రఫీ నాయక్, తలుపుల ఉప సర్పంచ్ డికె.బాబు,వైస్ ఎంపిపి ఓబుళేశ్వరి, సర్ప ంచులు శ్రీరామిరెడ్డి,క్షేవాలి,మాజీ సర్పంచులు పురుషోత్తంరెడ్డి. సూర్యనారా యణ రెడ్డి, ఫయాజ్ అహమ్మద్, గిరిధర్‌రెడ్డి. మాజీ జడ్‌పి వైస్ చైర్మన్ కుల శేఖర్‌రెడ్డి, టీచర్ టోపి రమణ, ఉబ్బర మదు సూదన్‌రెడ్డి దివాన్ వలి, ప్రభు,గోపాల్‌రెడ్డి మౌళా,వివేకానందరెడ్డి క్రిష్ణారెడ్డి, లోకనాథరెడ్డి తదితర నాయకలు, కార్యకర్తలు, వాలంటీర్లు, కన్వీనర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఐకమత్యంతో పనిచేద్దాం మరోమారు పార్టీని అధికారంలోకి తీసుకువద్దాం

ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త

నియోజకవర్గంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు అందరం ఐకమత్యంతో పనిచేసి మరో మారు పార్టీని అధికారంలోకి తీసుకువద్దామంటూ ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని గుండా కళ్యాణ మండపంలో బత్తలపల్లి, తాడిమర్రి మండలాలకు చెందిన సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ఎంఎల్‌ఏతో పాటు నియోజకవర్గ పరిశీలకులు పెద్దిరెడ్డి, ఎంపీపిలు గుర్రం వనజ, పాటిల్ భువనేశ్వరరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ, నియోజకవర్గ పరిశీలకులు మాట్లాడతూ 2024ఎన్నికలు వైకాపా శ్రేణులకు అత్యంత కీలకమైనవన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అందరం ఏకతాటిపైకి వచ్చి పనిచేసి జగన్‌మోహన్‌రెడ్డితో పాటు పార్టీని అధికారంలోకి తీసుకువద్దామన్నారు. అవినీతిలేని పారదర్శక పాలనే ప్రాధాన్యతగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమాలను ప్రజలకు వివరించి, ప్రజలు ఓటువేసేలా అవగాహన కల్పించాలన్నారు. సచివాలయ వ్యవస్థతో ప్రజలకు పాలన దగ్గర చేసిన ఘణత ముఖ్య మంత్రిదన్నారు. ఆయన చూపి న మార్గదర్శకంలో వాలంటీర్లు, కన్వీనర్లు పనిచేయాలన్నారు. రాష్ట్రంలో ఆదర్శ వంతమైన నియోజ కవర్గంగా ధర్మవరంను తీర్చిదిద్దడంలో అందరూ సహకారం అందించాలన్నారు. గత చంద్రబాబు పాలనంతా అన్ని వర్గాలను మోసం చేయడానికే సరిపోయిందన్నారు. చంద్ర బాబు మోసపూరిత పాలన విషయాన్ని ప్రజలలో ఎల్లప్పుడూ చర్చ జరిగేలా ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా అధికార ప్రతి నిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండలకన్వీనర్లు బగ్గిరి బయపరెడ్డి, ఆర్వేటి రామాంజనేయులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

మాట్లాడుతున్న నియోజకవర్గ పరిశీలకుడు

అధికారులకు తలపోటుగా మారిన చైర్మన్ తనయుడి తీరు..!

- కార్యాలయ తలుపులు మూసుకుని తోపులాట

మడకశిర టౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

.తనకు ఏ మాత్రం సంబంధం లేక పోయినా కనీసం పాలక వర్గం సభ్యుడు కాకున్నా ప్రతి విషయంలోనూ జోక్యం చేసుకుంటూ అధికారులపై పెత్తనం చెలాయిస్తూ వస్తున్న చైర్మన్ తనయుడి తీరును నగర పంచాయితీ అధికారులుప్రతిఘటించలేక నిమ్మకుండి పోతున్నారు. ఇతని ఆగడాలు రోజు రోజుకు శృతి మించిపోతున్నాయన్న ఆరోపణలు వుంటున్న నేపథ్యం లోనే ఏకంగా కార్యాలయం తలుపులు వేసుకుని తోపులాట చేసుకున్న విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ తతంగం గత శనివారం నుంచి నేటి వరకు కొనసాగుతూ వస్తున్న విషయం బయటికి పొక్క నీయకుండా లోలోపలే కార్యాలయ సిబ్బంది మదనపడుతూ విధులు నిర్వర్తించలేని పరిస్థితి దాపురించిందన్న వాదనలున్నాయి. ఈ తతంగం అంతా మడకశిర నగర పంచాయితీలో చోటు చేసుకోవడం విశేషం. ముఖ్యంగా నగర పంచాయితీ చైర్మన్ లక్ష్మినరసమ్మ కాగా ఆమె నిరక్షరాస్యురాలు కావడంతో అవకా శాన్ని ఆసరాగా చేసుకుని అధికారికంగా పదవిని అలంకరించిన అధికారులు దూడూ బసవన్న అవతారం ఎత్తడంతో తనయుడే పెత్తనం చలా యిస్తూ వస్తున్నట్లు తోటి పాలక వర్గ సభ్యులే బహిరంగంగ విమర్శలు గుప్పిస్తూ వస్తున్నారు. ఈ తనయుడికి ప్రధానంగా నియోజకవర్గ కీలక నేత అండదండలు పుష్కలంగా ఉంటుండడం మూలంగా ఇతని ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని విమర్శలు వెలువెత్తుతు న్నాయి. నగర పంచాయితీ పరిధిలో అరకొరగా, పలు చోట్ల పూర్తి స్థాయిలో పనుల్లోనూ జరుగుతున్న విషయాల్లో జోక్యం చేసుకుంటూ అందిన కాటికి దోచుడు పర్వంకు తెరలేపి నట్లు కూడా తోటి పాలక వర్గ సభ్యులే పేర్కొంటుండటం విశేషం. చివరకు పలువురు వార్డు కౌన్సిలర్లు గుత్తెదారుల అవతారం ఎత్తి పనులు చేసినప్పటికీ ఆ పనుల లోను పర్సంటేజ్ కావాలంటూ హుకుంజారీ చేయడం విమర్శలకు దారి తీస్తుంది. దీనికి తోడు నగర పంచాయితీ పరిధిలో ఇక్కడి వానులు నివాస గృహాలు ఏర్పాటు చేసుకోవాల న్న నగర పంచాయితీ అనుమతులు ఉన్నప్పటికీ నిర్మాణ విషయంలో కొర్రి వేస్తూ అందిన కాటికి దండుకుంటున్నట్లు కూడా వినికిడి ఉంది. అంతేకాకుండా వ్యాపార దుకాణాల ముందు భాగంలో వ్యాపార యజమాన్యాలు తమ దుకాణాల ముందు భాగంలో వ్యాపార యజమాన్యాలు తమ దుకాణం పేరు రాయించు కోవడానికి ఏర్పాటు చేసుకునే బోర్డు విషయంలో కూడా తనకు ముడుపులు చెల్లిస్తే తప్ప రాయించుకోలేని దుస్థితి నెలకొందని పలువురు వ్యాపార వర్గాలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇదిలా ఉండగా సాధారణంగా జరిగే సర్వసభ్య సమావేశా ల్లో సైతం సభ్యులకు తప్ప అన్యులకు నిబంధనల సాకుచూపిస్తూ ప్రవేశం లేదంటూనే మరోపక్క చైర్మన్ తనయుడికి మాత్రం ప్రత్యేక కుర్చీ వేసి సభను జరుపేసుకుని రావడాన్ని పలువురు కౌన్సిలర్లే తప్పు పడుతూ వస్తున్నారు. ఓ వేళ లేవనెత్తిన ప్రయోజనం లేకుండా పోతోందంటూ అధికా రుల తీరుపై మండిపడుతూ లోలోపలే మదన పడుతువస్తున్నట్లు తెలిసిం ది. ఇటువంటి తరుణంలో తనయుడి తీరును కట్టడి చేయవలసిన మున్సిపల్ అధికారులే నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో పేనుకు పెత్తనం ఇచ్చిన చందంగా కార్యాలయం తయారైందన్న వాదనలు అధికంగా వినిపిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో ప్రభుత్వం అనర్హత పింఛన్లను తొలగించాలని కొత్త నిబంధనలు విడుదల చేయడంతో మున్సిపాలిటీలో కొన్ని సచివాలయాల పరిధిలో వారి అనుచరులవే నిబంధనలకు విరుద్దంగా వెయ్యి గజాల పైన ఉంటున్న ఇళ్లను గుర్తించి పింఛన్లు తొలగించేందుకు నోటీలు జారీ చేసే విషయంలో చైర్మన్ తనయుడు ఆ పింఛన్లను తొలగిం చరాదంటూ మున్సిపల్ అధికారుల తో వాగ్వివాదానికి దిగినట్లు సమాచా రం. అధికారులు తాము నిబంధనలు మేరకే పాటిస్తామని ఖరాకండిగా పేర్కొన డంతో తొలుత మాటలు యుద్దంతో ప్రారంభమై తదనంతరం తలుపులు వేసుకుని తోపులాట కూడా చేసుకుంటున్నట్లు ఆ కారార్యల యంలోకి క్రింది స్థాయి అధికారులే బాహాటంగా పేర్కొంటుండడం గమనా ర్హం. నగర పంచా యితీ కార్యాలయంలో అధికారులు చైర్మన్ తనయుడు బిగ్గర అరుపులు చేసుకోవడంతో ఆ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉన్నవారి తోపాటు పనుల కోసం వచ్చిన వారు అరుపులు విని నిర్గాంతం పోవడం వంతైంది. ఈ నేపథ్యంలో కార్యాలయ సిబ్బంది అభద్రత భావంతో విధి లేని పరిస్థితుల్లో విధులు నిర్వర్తించే పరిస్థితి ఏర్పడిందన్న వాదనలున్నాయి. ఈ తతంగం ఇంతటితో ముగింపు పలికి చైర్మన్ తనయుడు పెత్తనం కట్టడి చేయకపోతే ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు స్థానచలనం చేసుకుని ఇతర ప్రాంతానికి వెళ్లడానికి లోలోపల ప్రయత్నిస్తున్నట్లు కూడా విశ్వసనీయ సమాచారం. ఈ నగర పంచాయితీలో గత నాలుగు రోజుల నుంచి జరుగుతున్న రచ్చరచ్చ గురించిజిల్లా సంఘాల ఉద్యోగ నాయకుల దృష్టికి తీసుకుని పలువురు వెళ్లినట్లు సమాచారం. ఈ రచ్చ రచ్చ విషయమై కమిషనర్ ఏమంటున్నా రంటే.. సంబంధం లేని విషయంలో అనునిత్యం చైర్మన్ తనయుడు జోక్యం చేసుకుంటూ అధికారుల విధులకు అడ్డంకిగా మారి మరో అడుగు ముందుకు వేసి ఏకంగాకమి షనర్‌ను, రెవెన్యూ అధికారిని, సీనియర్ అసిస్టెంట్ తదిత రులపై అగౌరవపరిచే విధంగా సంభాషణ జరిపడం వాగ్వివాదం, తోపులాట విషయాన్ని కమి షనర్ ప్రభాకర్‌రావు దృష్టికి తీసుకెళ్లి వివరణ కోరగా అలాంటిదేమీ లేదని పేర్కొనడం గమనార్హం. ఏదో కుర్రోడు ఆవేశంగా మాట్లా డాడు తప్ప ఇలాంటివి సహజమే వదిలేయండి అంటూ పాత్రికేయుల వద్ద పేర్కొనడం విశేషం.

మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ హోదాలో తనయుడు

అవ్వ తాతలపై జగనన్న ప్రతాపం

- వికలాంగులు, వితంతువులకు నోటీసులా..? - సీఎం నిర్ణయాలతో సామాజిక భద్రత కరువు - అనంతపురం పింఛన్ దారులకు అండగా నిలుస్తాం - జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆగ్రహం

అనంతపురం అర్బన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

.తాను అధికారంలోకి వస్తే సామాజిక పింఛన్ 3వేలు ఇస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకేసారి ఏడాదికి 2500 చొప్పున పెంచుతానని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు పింఛన్ల రీ సర్వే పేరిట అవ్వా తాతల పై ప్రతాపం చూపుతున్నారని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంత పనురం అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ టి.సి.వరుణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరికి వికలాంగులు, వితంతువులకు కూడా నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలకు 50వేల మందిని అనర్హులను వస్తు న్నారు. వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి అనుచిత నిర్ణయాలతో రాష్ట్రంలో సామాజిక భద్రత కరువైందని వరుణ్ మండి పడ్డారు. వాలెంటీర్ల ద్వారా త్రపి నెల ఒకటో తేది వేకువ జామున నుంచే పింఛన్లు పంపిణీ చేస్తున్నామని ప్రగల్భాలు పలికిన స్థానిక ప్రజా ప్రతినిధులు ఇప్పుడు ఏమి సమాధానం చెబుతారన్నారు. కరువు జిల్లా అయిన అనంతలో సామాజిక పింఛన్లపై ఆధారపడి వేలాది మంది అవ్వా, తాతలు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు జీవిస్తున్నారన్నారు. గత 15 సంవత్సరాలుగా పింఛన్లు అందుకున్న వారు ఇప్పుడు ఏ విధంగా అనర్హులు అవుతారో సమాధానం చెప్పాలన్నారు.

అవ్వా తాతలతో మాట్లాడుతున్న టిసి వరుణ్

విద్యారంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్న ముఖ్యమంత్రి జగన్ - ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

కదిరి, డిసెంబర్ 29, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యతను ఇస్తూ విద్యార్థిని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాడని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి తెలిపారు. ఈ సందర్భంలో మున్సిపల్ పరిధిలోని వీవర్స్ కాలనీలో మున్సిపల్ హైస్కూల్‌తో పాటు కుమ్మరవాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ముఖ్యమంత్రి అమలు చేసిన జగనన్న కానుక బైజూస్ యాప్‌ను అనుసంధానం చేసిన ట్యాప్‌లను గురువారం 8వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులు థ్యాంకూ సిఎం మామయ్య అంటూ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. అమ్మఒడి, వసతిదీవెన, విద్యాకానుక, వంటి తదితర పథకాలను కేవలం విద్యారం గాలకే కేటాయించి నిరుపేద విద్యార్థులకు సైతం కార్పోరేట్ స్థాయి వసతి సౌకర్యాలు కల్పించాడన్నారు. నాడునేడు పథకం కింది వేలాది పాఠశాల లు అత్యాధునికంగా మార్పుచే సిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోట అమర్నా థ్‌రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాజశేఖర్‌రెడ్డి, జడ్పిటిస